# అమ్మ

కంచుమర్తి వేంకటేశ్వరరావు



త్రాయారమ్మ గారింటికి వెళ్ళి వస్తున్న మాణిక్యమ్మ కాలిజోడు మధ్యలో తెగి పోయింది. మాణిక్యమ్మకు ఎలా వయస్సయి పోయిందో జోడుకూడా ముక్కలు ముక్కలుగా తెగి జీర్ణావస్థలో ఉంది.

తెగిన జోడును పారెయ్యలేక, కుట్టించ డానికి కొంగున చిల్లరపైసలు లేక పదిలంగా చేత్తో పట్టుకుని వచ్చింది మాణిక్యమ్మ ఇంటికి.

గుమ్మంలోకి అడుగు పెట్టగానే లోపలి నుండి వచ్చిన కోడలు కమల కయ్యమంది.

"ఆ దిక్కుమాలిన జోడును పారెయ్యకుండా చేత్తో మరీ తీసుకొచ్చారు. కొడుకు కనీసం జోడైనా కొనడని నలుగురికీ తెలియాలి కాబోలు."

కోడలి మాటలు కొత్త కాదు మాణిక్యమ్మకు.

అందుకనే కోడలుతో వాదించకుండా ఏడుస్తున్న చిన్న మనవడిని ఎత్తుకుంది.

మాణిక్యమ్మ భర్త మాధవరావు సంవత్సరం క్రితం గుండెపోటుతో మరణించాడు. అంతకు ముందు రోజున భర్తతో బజారు కెళ్ళిన మాణిక్యమ్మ కోడలుకు గాజులు, మనవళ్లకు బట్టలు కొన్నది.

"మాణిక్యం ... నీ జోళ్ళు మరీ పాతబడి పోయాయి" అని జోళ్ల షాపుకు తీసుకెళ్లాడు మాధవరావు.

"నా కెందుకండీ కొత్త జోళ్ళు."

మాధవరావు పట్టుపట్టి కొన్నాడు.

అందుకే ఆ జోళ్లంటె మాణిక్యమ్మకు ప్రాణం. ఆ జోళ్లను చూచినప్పుడల్లా చనిపోయిన భర్త గుర్తుకొచ్చి కన్నీళ్లు వచ్చేవి మాణిక్యమ్మకు.

ఆ జోళ్లను భద్రంగా ఒక మూల ఉంచి ఎక్కడికన్నా వెళ్లితే వేసుకునేది. ఆరునెలల తర్వాత ఒక జోడు కొంచెం తెగితే కొడుకు దగ్గర పావలా తీసుకుని కుట్టించుకుంది. అక్కడనుండి మొదలయ్యాయి జోళ్లకు అప్పుడప్పుడు అతుకులు పడడం.

ఒకరోజు కమల బజారుకెళ్లి పిల్లలకు బట్టలు, జోళ్ళు కొనుక్కొని వచ్చింది.

ఆ రాత్రి కొడుకు సత్యం అన్న మాటలు చిన్నగా వినిపించాయి.

"అమ్మ జోళ్ళు తెగిపోయాయి. తీసుకు రాక పోయావా"

తన మీద ఆ మాత్రం ప్రేమ ఉన్నందుకు పొంగిపోయింది.

"ఈ వయస్సులో మీ అమ్మకు షోకులు కావాల్సివచ్చాయా ... ఇంట్లో కూర్చున్న ఆవిడకెందుకు జోళ్ళు."

కోడలు సమాధానం కొంత బాధనిపించింది మాణిక్యమ్మకు.

కొడుకు మాటలు మరి వినిపించలేదు.

కోడలు చేస్తున్న ఆధిపత్యాన్ని గాని, విసిరే విసుర్లను గాని పెద్దగా పట్టించుకునేది కాదు మాణిక్యమ్మ.

ఆ అమాయకత్వమే మరింత బలాన్నిచ్చేది కమలకు.

మీ గృహాలంకరణకు
కావలసిన
ఫర్నిషింగ్స్, డోర్ కర్టెన్స్,
బెడ్ షీట్స్, టవల్స్,
కార్పెట్ కవర్స్, సోఫా కవర్స్‌కు
దర్శించండి
ఫోన్: 73708
డెకార్స్
V.H.R. కాంప్లెక్స్, బీసెంట్ రోడ్
విజయవాడ-2.
PAPUB

జర్మ్స్ కటర్


తామర, గజ్జి, చిడుములకు

జి. జయలక్ష్మీదేవి

జననం: 7-9-41 ★ మరణం: 10-7-81
నీ ఆదరాభిమానములను ఎప్పటికీ మరచిపోలేని
భర్త : జి. సుబ్రహ్మణ్యం
కుమారుడు : జి. శ్రీనివాస్
దుర్గ్ (మ.ప్ర)

# అమ్మ

పాతబడిన జోళ్లతోనే సరిపెట్టుకుని వస్తోంది.

మళ్లీ ఈ రోజు ఒక జోడు తెగిపోయింది.

మరి కుట్టించడానికి పనికిరాదు.

అదీగాక భర్త ముచ్చట పడి కొన్నజోళ్లు కనుక పారెయ్యడానికి మనస్సంగీకరించడం లేదు.

పదిలంగా ఒక దగ్గర ఉంచిందా జోళ్లను.

జోళ్లు లేకుండానే నడవడం అలవాటయింది మాణిక్యమ్మకు.

* * *

"కమలా ... వరండాలో నా జోళ్లు ఎక్కడా కనిపించడం లేదు. వెధవది రెండు నెలలయింది కొని, అప్పుడే తెగిపోయింది నిన్న. అలా ఆఫీసు కెళ్లేటప్పుడు కుట్టించాలనుకుని అరగంట ముందే బయలుదేరుతున్నాను. చూడు... చూడు ... పిల్లలు వాటితో ఆడి ఎక్కడ పెట్టేసారో కనబడితే కాగితం చుట్టి బేగ్‌లో పెట్టివ్వు."

ఆఫీసుకు బయలుదేరుతున్న సత్యం వరండాలో జోళ్లు కనబడక పోయేసరికి గంతు లేయడం ప్రారంభించాడు.

కమల గదంతా వెదికింది.

జోళ్లు కనిపించలేదు.

"అబ్బబ్బ...పెట్టిన చోట ఉంచరు కదా వస్తువుల్ని. పిల్లలెక్కడ పెట్టేసారో. బడి నుండి వాళ్లొస్తేగాని తెలియదు ఎక్కడున్నాయో."

విసుక్కుంటూ బయటి కెళుతున్న సత్యం ఆగిపోయాడు.

మాణిక్యమ్మ చేత్తో జోళ్లను పట్టుకుని వచ్చింది.

"ఒరేయ్...ఉదయం చూసానురా ... నీ జోడు తెగిపోయి ఉంది. సమయానికి పిల్లలు కూడా లేరు. జోళ్లు లేకుండా ఆఫీసుకెలా వెళతావు? వెళ్లేలోపల వచ్చేయచ్చునుకుని జోళ్లను బజారుకు తీసుకెళ్లి కుట్టించానురా." అని మాణిక్యమ్మ చేతిలోని జోళ్లను కొడుకు కాళ్లదగ్గర ఉంచింది.

## తేడా

నీలో లేని అందాన్ని
చూపమంటున్నావు అద్దాన్ని.
అదెలాగూ చూపదు.
నీవెలాగైనా దాన్ని
బద్దలుకొట్టక మానవు.
నీకూ అదానికీ ఎంత తేడా !

## పెడబొబ్బలు

బుజ్జగించి
నీ చేత బహూపరాక్కని
అనిపించుకున్నవారే
బొజ్జలు పెంచుకుని
నీవు విమర్శిస్తే
పెడబొబ్బలు పెడతారు !

## ప్రగతి

చేరాల్సిన దూరం
ఎంతనేది కాదు ప్రశ్న.
మనం వెళుతున్న
వేగం ఎంతన్నదే సమస్య.

— పరిగి రాధాకృష్ణ

అమ్మ ముఖం చూడలేక తలొంచుకున్న సత్యానికి అమ్మ కాలి నుండి రక్తం కారుతుండడం కనబడింది.

కంగారు పడ్డాడు సత్యం.

"అమ్మా...ఆ రక్తమేమిటి ?"

"రోడ్డుమీద ఎవడో ఆకతాయి వెధవ గాజుపెంకు పడేసినట్లుంది, చూడకుండా దాని మీద కాలేసాను. గుచ్చుకుందంతే. పెంకు వచ్చేసిందిలే కంగారు పడకు."

అని లోపలకు వెళ్లిపోయింది మాణిక్యమ్మ.

సిగ్గుతో కుంచించుకు పోయిన సత్యం అమ తెచ్చిన జోళ్లలో కాళ్లు పెడుతుంటే చిన్నగా వణికాయి.

అమ్మ గుండెల పైన పాదాలు పెడుతున్నట్లనిపించింది.

అంతే ...

గబ గబ బయటకు వెళ్లాడు.

ఆఫీసుకు కాదు ...

జోళ్ల షాపుకు ...

అమ్మకు జోళ్లు కొనడానికి. ★